## 3. (17)

దా.కీ. 34:1-10

పల్లవి: సన్నుతింతు నెప్పుడెహోవాను తన కీర్తి నా నోట నుండును

1. అతిశయింతు నెహోవానుబట్టి సంతోషింతురు దీనులు విని ॥సన్ను॥

2. ఘనపరచుడి దేవుని పేరు గొప్ప చేయుదుము ఏకముగ ॥సన్ను॥

3. తన యొద్ద నే విచారించగ తప్పించె నన్ను భయములనుండి॥సన్ను॥

4. తనను చూడగ వెల్గు కలిగెను తమ ముఖములు లజ్జింపకుండె॥సన్ను॥

5. యెహోవా భక్తులందరి చుట్టు దూత కావలియుండి రక్షించు ॥సన్ను॥

6. దేవుడుత్తముడని రుచిచూడు ధన్యుడు తన్నాశ్రయించువాడు॥సన్ను॥

7. ఆకలెత్తు సింహపు పిల్లలకు ఆశ్రితులకేమి కొదువలేదు ॥సన్ను॥